క్లుప్తంగా

తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలి

నాగార్జునసాగర్ : నందికొండలోని సాగర్ కాల నీలలోని నివాసితులు 59జీఓ ప్రకారం ఇప్పటి వరకు మూడుదఫాలుగా నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు పెద్దవూర తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని తహసీల్దార్ సైదులు గౌడ్ గురువారం ఒక ప్రక టనలో తెలిపారు. ఐదు రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగించే ఆలోచనలో ప్రభుత్వం ఉం దని తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

డిండి : మండల కేంద్రంలోని ఐటీఐలో ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద స్వల్పకాలిక కోర్సులైన డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్(కంప్యూటర్), డిస్ట్రిబ్యూషన్ లైన్‌మెన్ (ఎలక్ట్రిషియన్), గ్యాస్ ఆర్క్ వెల్డింగ్(వెల్డర్), ఫోర్‌మెన్‌రోడ్స్ అండ్‌రన్ వేస్(సివిల్)లో రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ భయ్యా మల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఏప్రిల్ ఒక టోతేది నుంచి ప్రారంభమవుతాయని, ఇప్పటి వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. 15 నుంచి 45ఏళ్ల వయస్సు కలిగిన వారు ఈనెల 27వ తేదీలో ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్స్, బ్యాంకు, పాసు బుక్ జీరాక్స్‌తోపాటు రెండు పాసుపోర్ట్ సైజు ఫొటోలు తీసుకొని ఐటీఐ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగతా వివరాలకు 9441237136 ఫోన్‌నెంబర్‌ను సంప్రదిం చాలని తెలిపారు.

అంబేద్కర్ భవన అభివృద్ధికి కృషి

దేవరకొండ : పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ భవన అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా నని నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పొట్ట మురళీ అన్నారు. గురువారం దేవరకొండలోని రహ దారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్య క్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, పొట్ట సుగుణయ్య, ఎర్ర ఆంజనేయులు, మహేంద ర్, భాస్కర్, మోశయ్య, పాల్గొన్నారు.

రైతులు ఐకమత్యంగా ఉంటేనే మద్దతు ధర

తిరుమలగిరిసాగర్(నాగార్జునసాగర్) : రైతు లు ఐకమత్యంగా ఉంటేనే మేలు జరిగి మద్దతు ధర దక్కుతుందని ఏడీఓ హుస్సేన్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని నెల్లికల్లు రైతు వేదికలో రైతులకు ఎఫ్‌పీఓ(రైతు ఉత్ప త్తిదారుల సంఘం) అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో వ్యవ సాయాధికారి జానకి రాములు, నాట్కో ట్రస్టు జీఎల్ఎన్ రావు, పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదువుకోవాలి

త్రిపురారం : విద్యార్థులు భయం వీడి క్రమ శిక్ష ణతో చదువుకోని పరీక్షలు రాయాలని బీజేపీ మహిళ మోర్చా జిల్లా కార్యదర్శి సింగం జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని పెద్దదే వుల పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. చదువులతోనే సమా జంలో తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దదేవుల పల్లి శక్తి కేంద్రం ఇన్ చార్జ్ గండికొట గోపి, అల్లాని జగదీశ్వర్, బూత్ అధ్యక్షుడు దామెర సంతోష్, గుండె బోయిన వెంకన్న, కందుకూరి సైదులు, వెం కన్న, కోటేష్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

ఒత్తిడికి గురికాకూడదు

దేవరకొండ : విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకూడదని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఆయూష్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో బొడ్డుపల్లి ఆయుర్వేదిక యునాని వైద్యురాలు ఊర్మిళ, షారూకి, మోహరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

విద్యతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

వేములపల్లి : విద్యార్థులు విద్యతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తహసీల్దార్ తిరం దాసు వెంకటేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తర గతి విద్యార్థులకు గణితం పుస్తకాలను ఉచితం గా పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ చెల్లం పాండు రంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి, అయ్యప్పరెడ్డి, ఉపేందర్, యాదమ్మ పాల్గొన్నారు.

ఎరుకలపై ప్రభుత్వాలది చిన్నచూపు

మిర్యాలగూడ టౌన్ : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఎరుకు లను చిన్న చూపు చూస్తున్నాయని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య ఆరోపించారు. గురువారం పట్టణంలోని సుందర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు.రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు.

నేటినుంచి మైసమ్మ తల్లి జాతర

- మూడు రోజుల పాటు ఉత్సవాలు
- ముస్తాబైన ఆలయం
- వివిధ గ్రామాల నుంచి తరలిరానున్న భక్తులు



ఉత్సవాలకు ముస్తాబైన దేవాలయం

చింతపల్లి : భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా పేరొందిన శ్రీ గట్టులక్ష్మి మైసమ్మ జాతర ఉత్సవాలు నేటితో ప్రారంభం కానున్నాయి. ఈనెల 19వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్–నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై చింతపల్లి, నసర్లపల్లి గ్రామాల మధ్య రోడ్డు పక్కన శ్రీ గట్టులక్ష్మి మైసమ్మ తల్లి ఆలయాన్ని 38 సంవత్సరాల క్రితం నిర్మించారు. అంతకుముం దు ఇక్కడ చిన్న గుడి మాత్రమే ఉండేది. భక్తులు ఇచ్చిన విరాళాలతో అమ్మవారి విగ్రహాన్ని 12ఏళ్ల కిందట ప్రతిష్ఠించి ఆలయాన్ని నిర్మించారు. ఆలయ నిర్మాణం పూర్తి స్థాయిలో జరగాల్సి ఉంది. మం డల ప్రజలే కాక ఇతర మండలాల ప్రజలు ఎంతో నమ్మకంతో అమ్మవారిని కొలుస్తారు కోరిన కోర్కె లు తీరగానే అమ్మవారికి మొక్కులు తీర్చి కందూళ్లు చేస్తారు. భక్తులతో ఆలయం ఎల్లప్పుడు సందడిగా ఉంటుంది.

18న బోనాలు

శ్రీ గట్టులక్ష్మి మైసమ్మ జాతర ఉత్సవాలు 17 నుంచి ఈనెల 19వ తేదీ వరకు జరగనున్నాయి. ఉత్స వాల్లో భాగంగా ఈనెల 17న జాతర ప్రారంభం, అమ్మవారికి ప్రత్యేక పూజలు, 18న బోనాలు, జాతర, పలహారపు బండ్లు, వనవాసం, అన్నదానం , 19న అమ్మవారి జాతర ముగింపు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. జాతర ఉత్సవాల సందర్భం గా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆలయ నిర్మాణం, ఉత్సవాలను భక్తుల విరాళాలతో ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సంద ర్భంగా భజనలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించనున్నారు. దేవాలయ పీఠాధిపతులు దున్న ఇద్దయ్య, కురుమిద్దె జంగయ్య, పర్వతానంద స్వాములు ప్రతిష్ఠించారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం



“ ఈనెల 17 నుంచి 19 వరకు నిర్వహించనున్న శ్రీ గట్టులక్ష్మి మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. రాష్ట్ర రహదారి పక్కనే దేవాలయం ఉండడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అమ్మవారిని దర్శించుకుం టారు. ప్రతి నిత్యం ఈ దేవాలయంలో అందు బాటులో ఉండి అమ్మవారికి పూజలు నిర్వహి స్తుంటాను.

–గండికోట చంద్రశేఖర్, పూజారి

ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకు మార్ అన్నారు. గురువారం మండలంలోని దుగ్యాల మోడల్ స్కూల్‌లో గండూరి సునిత జ్ఞాపకార్థం ఆమె భర్త గండూరి మార్కండేయ, వారి కుమారుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన కళా వేదికను ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందుతుందన్నారు. కళావేదిక ఏర్పాటుకు సహకరించిన దాతలను అయన అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, గండూరి మార్కెండయ్య, ఏడుకొండల్‌యాదవ్, ముత్యం రావు, ఎంఈఓ తరి రాము, ఎస్ఎంసీ చైర్మన్ జెల్లా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ మల్లేష్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

చింతపల్లి : మండల పరిధిలోని కుర్మేడు గ్రామం లోని ముత్యాలమ్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురు వారం దేవాలయ కమిటీ ప్రత్యేక పూజా కార్యక్రమా లు, వన వాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయడంతో పాటు దేవాలయాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చాంద్‌పా షా, వింజమూరి రవి, మాస భాస్కర్, నాదిరి రమేశ్, శ్రీశైలం, విజయ్‌కుమార్, అక్రంయాదవ్, పులిరాజు, నిరంజన్, వెంకటయ్య పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే క్రిమినల్ చర్యలు



రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

మిర్యాలగూడ : రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి హెచ్చరిం చారు. గురువారం పట్టణంలోని విద్యానగర్‌లోని రేషన్ దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి బియ్యం నిల్వలను పరిశీలించారు. దుకాణంలో 37క్వింటాళ్ల 55కిలోల బియ్యం తక్కువగా ఉండడం తో దుకాణం ఇన్‌చార్జ్ డీలర్ ధీరావత్ అశోక్‌పై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దుకాణం లోని నిల్వలను పక్కన ఉన్న మరో దుకాణ డీలర్ ఎస్‌కె.అహ్మద్‌కు అప్పగించినట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినా, అక్రమంగా తరలిం చినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. కార్డుదారుల నుంచి బియ్యాన్ని కొను గోలు చేసి దందా చేస్తున్నారన్నారు. రేషన్ అక్రమ దందాలపై నిఘా ఉంచామన్నారు. అన్ని రేషన్ దుకాణాలను ప్రతిరోజు తనిఖీల చేస్తామని చెప్పారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ ఆర్ఐ సురేం దర్‌సింగ్ ఉన్నారు.

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

దేవరకొండ : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు అన్నారు. గురు వారం స్థానిక ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు స్వయం సహాయక బృందాల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్ల ప్రదర్శనను ఆయన ప్రారం భించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అలివేలు, రే ణుక, లింగారెడ్డి, నర్మద, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో కొత్ర అంజమ్మకు గుండె ఆపరేషన్ కోసం మం జూరైన రూ.2లక్షల ఎల్ఓసీని ఆమె కుమారుడు కొత్ర నరేందర్‌కు గురువారం మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మం డల రైతుబంధు సమితి అధ్యక్షుడు బల్గూరి నగే ష్‌గౌడ్, కొప్పోలు సర్పంచ్ తిరుగుడు జ్యోతి లిం గారెడ్డి, వార్డు సభ్యులు పొగాకు వెంకన్న, జాల పెద సత్తయ్య, ఇటికాల శ్రీను, మేకల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు ఇళ్లు, స్థలాలు ఇవ్వాలి

పెద్దవూర : ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద ముస్లిం లకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మండల కో–ఆ ప్షన్ సభ్యుడు ఎస్‌కే బషీర్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ ఎస్ అనుబంధ మైనార్టీ ముఖ్య కార్యకర్తల సమావే శంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18న పెద్ద వూర మండల కేంద్రంలో బీఆర్ఎస్ అనుబంధ ముస్లిం మైనార్టీ నియోజకవర్గ జనరల్‌బాడీ సమా వేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో మండల అధ్యక్షుడు ఎండీ.హైమద్‌అలీ, ఏఎంసీ డైరెక్టర్ మస్తాన్, నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రానున్న మూడు, నాలుగు నెలలు నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు విస్తృ తంగా పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని ఎమ్మెల్యే న ల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములపల్లి, మాడ్గులపల్లి మండలా ముఖ్య నాయకులతో విస్తృ తస్థాయి సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్నివర్గాల సం క్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న వాటిని నాయకు లు, కార్యకర్తలు తిప్పికొట్టి నిజాలను ప్రజలకు వివ రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, మండల పార్టీ అధ్య క్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, ఇరుగు వెంకటయ్య, జిల్లా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కట్టా మల్లేశ్‌గౌడ్, కాత్రగడ్డ రాజగోపాల్ రావు, మాడ్గులపల్లి మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మిర్యాల మధుసూదన్, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పర్ధర్‌రెడ్డి, జెత్రిపోతుల రాములుగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రభుత్వం పెద్ద పీట



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పాడి రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి అన్నారు. పశు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని గురువారం ఆయన మండలంలోని బోయగూడెం గ్రామంలో ప్రారంభించి మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. పాడి రైతులను ప్రోత్సహించడానికి పాల సేకరణ ధరలను పెంచినట్లు తెలిపారు. అనం తరం ఆయన పాడి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీని పశువైద్య సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే మండలంలోని బోయగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ జాతరలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పశువైద్య అధికారి ఈఓ, డీఎల్‌డీఏ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎం పీపీ ఆంగోతు భగవాన్ నాయక్, వైస్ ఎంపీపీ యడ వల్లి దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నెమలి సునితకృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బొల్లేపల్లి రమణరాజు, డాక్టర్లు కేశవ్ అజ్మీరా, నాగార్జునరెడ్డి, బిక్యా నాయక్, భరత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, చంద్రబాబు, సాయి, కార్తీక్, మేగ్య నాయక్, యశ్వంత్‌రెడ్డి, బాలరాజు, గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, కూన్‌రెడ్డి లింగారెడ్డి, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై ప్రణాళికలు : ఎంపీపీ



శిక్షణను ప్రారంభిస్తున్న ఎంపీపీ సుమతి

హాలియా : 2023–24 ఆర్థిక సంవత్సరానికి మండ లంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అను ముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం తెలిపారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో గురువారం మం డల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ మిషన్ మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా నిర్వహించిన పలు గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల అవ గాహన సదస్సులో ఆమె మాట్లాడారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శిక్షణ పొందిన అధికారులు గ్రామాల్లో పర్యటించి పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన పనులను గుర్తించి సమగ్ర సమాచారాన్ని ఉన్నతాధి కారులకు తమ నివేదికలను సమర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని పంగ వానికుంట తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ సాలీతో కలిసి అధికారులు గ్రామంలో పర్యటిం చారు. ప్రజలకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ డీఆర్‌డీఏ జిల్లా కోఆర్డినేటర్లు మొయినోద్దీన్, ప్రభాక ర్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, ఏపీఓ కళావతి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరు లు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకారం



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు

మాడుగులపల్లి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కస్తూరి ఫౌండేషన్ అన్నివిధాలా సహకరిస్తుందని ఆ ఫౌండేషన్ సభ్యుడు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తోపుచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఫౌండేషన్ తరఫున గురువారం ఆయన స్టడీ మెటీరియల్ పం పిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న కస్తూరి ఫౌండే షన్ చైర్మన్ శ్రీచరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సాం బశివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం ధరలను నియంత్రించాలి



సర్వసభ్య సమావేశంలో ఎక్సైజ్ అధికారిని ప్రశ్నిస్తున్న ఎంపీపీ

నిడమనూరు : మద్యం ధరలను ఎమ్మార్పీ కంటే ఎక్కువగా విక్రయిస్తున్నారని ఎంపీపీ బొల్లం జయమ్మ మండల సభలో ప్రస్తావించడం చర్చ నీయాంశంగా మారింది. నిడమనూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ బొల్లం జయమ్మ అధ్యక్షతన నిర్వహించారు. అయితే సమా వేశంలో ఎక్సైజ్ అధికారి మాట్లాడుతున్న సందర్భం లో ఎంపీపీ పై ప్రవస్తావన తీసుకొచ్చింది. ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీంతో ఆ అధికారి తాను పెద్దవూరలో పనిచేస్తానని, ఇన్‌చార్జ్‌గా మండ లానికి వచ్చానని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని సమాధానం ఇచ్చారు. అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సభ్యులు 14మందికి 8మంది మాత్రమే హాజరుకాగా సర్పంచ్‌లు ఒకరిద్దరు మాత్రమే హాజరయ్యారు. ఇదిలా ఉండగా మార్కెట్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించి మొదటి సారి సమావే శానికి హాజరైన మర్ల చంద్రారెడ్డిని సభ్యులు, అధికారులు శాలువా కప్పి సన్మానించారు. కాగా గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు రోజు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎంపీపీ బొల్లం జయమ్మ తనయుడు బొల్లం రవి అనుచరులతో చింపివేయడాన్ని ఈ సం దర్భంగా సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఆ అసమ్మ తిని ఘటన జరిగిన తర్వాత రోజే చల్లారిందంటూ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరె క్టర్ వి. అంజయ్య, వైస్ చైర్మన్ బైరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీపీ సలహాదారు బొల్లం రవి, తహసిల్దార్ ప్రమీళ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీటీసీలు నాగేంద్రనారాయణ, మజ్జికపు ల/్మా, యాదయ్య, కో ఆప్షన్ మెంబర్ ఎస్‌కే సలీం, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

పురాతన శివాలయాన్ని సందర్శించిన స్థపతి

హాలియా : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పురాతన శివాలయాన్ని గురువారం చిన జీయర్ స్వామి శిష్యుడు శ్రీమాన్ ప్రసాద్ స్థపతి సందర్శించారు. ఈ సందర్భంగా పురాతన ఆలయాన్ని, శిల్ప నైపుణ్యా న్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. వెయ్యి ఏళ్ళ కిందట చోళుల కాలంలో వెలసిన ఈ ఆలయంలో ధ్వలింగాల శివ లింగాలు, శివాలయం ప్రాచీన సం స్కృతిని తెలుపుతోందన్నారు. అనుముల గ్రామం లోని ఆహల్య నది ఒడ్డున ఉన్న పురాతన శివాల యంలో రెండు శివ లింగాలు ఉన్నాయని, రెండు శివ లింగాలతో కూడిన శివాలయం జిల్లాలో మరె క్కడా లేదన్నారు. ప్రాచీన శిల్పశైలికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. శివాలయ పునర్నిర్మాణానికి తీసుకోవాల్సిన జాగ్రత లపై పలు సూచనలు చేశారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీమాన్ ప్రసాద్ స్థపతిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, నారాయణగౌడ్, శ్రీనివాస్, చంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీధర్, ప్రసాద్ నాయక్, సైదులు ఉన్నారు.

కొనసాగుతున్న ‘డబుల్’ దరఖాస్తుదారుల ఆందోళన



డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద భోజనాలు చేస్తున్న దరఖాస్తుదారులు

దేవరకొండ : అర్హులైన వారికి డబుల్‌బెడ్రూం ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ మూడు రోజులుగా దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డు లకు చెందిన పలువురు దరఖాస్తుదారులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. గురువారం పట్టణం లోని 12, 14, 20 వార్డులకు చెందిన పలువురు దరఖాస్తుదారులు డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద కుం టుంబ సభ్యులతో కలిసి వంటావార్పు నిర్వహిం చారు. అనంతరం అక్కడే భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో అధికారులు నిర్వహించిన సర్వే పారదర్శకంగా జర గలేదని ఆరోపించారు. అర్హుల జాబితా రూపొం దించడంలో అవకతవకలు జరిగాయని ఇప్పటికైనా సంబధిత రెవిన్యూ అధికారులు రీ సర్వే నిర్వహించి అర్హులైన వారికి డబుల్ ఇండ్లను కేటాయించాలని వారు కోరారు.

రాజకీయాలకు అతీతంగా సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సరళ

మిర్యాలగూడ : మండల అభివృద్ధికి రాజకీయాలక తీతంగా సహకరించాలని ఎంపీపీ నూకల సరళహ నుమంతరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీ డీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వ హించగా ఆమె పాల్గొని మాట్లాడారు. మండలం లోని అన్ని గ్రామాల్లో రోడ్లు, వీధి దీపాలు, డ్రెయినే జీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మోడల్ పాఠశాలలుగా తీర్చి దిద్దుతున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిజమైన అర్హులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ కొరత లేకుండా అధికారులు దృష్టి సారిం చాలని సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో ఉన్న ఖాళీ స్థలంలో కొంత భాగం మున్సిపాలిటీ వారు కేటాయించాలని ప్రతిపాదించ గా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలపకుండా నిరాకరించినట్లు తెలిపారు. కార్యాలయం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయాలని సభ్యులు కోరినట్లు తెలిపారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరే షన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీ, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు షాపులకు వేలం



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

డిండి : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్లే జాతీయ రహదారి వెంట నూతనంగా నిర్మించిన షాపులకు అద్దెకు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు సంబంధితాధికారులు గురువారం స్థానికం గా మార్కెట్ యార్డులో బహిరంగ వేలం పాట నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్‌కు 3షాపులు, ఎస్టీ రిజర్వేషన్‌కు ఒకటి, వికలాంగులకు ఒకటి, బీసీ రిజర్వేషన్‌కు 6, జనరల్‌కు 11 చొప్పున మొత్తం 22షాపులకు బహిరంగ వేలం వేసినట్లు దేవ రకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు. 22 షాపులకుగాను 27మంది టెండర్ ప్రక్రియలో పాల్గొన్నారన్నారు. వేలం పాటలో అతి ఎక్కువగా రూ. 6800, తక్కువగా రూ.5100కు షాపులను టెండర్‌దారులు దక్కించు కున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఈ.మల్లేశం, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ అజ్మీరరాజు, జిల్లా మార్కెట్ ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్న బీజేపీ

త్రిపురారం : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొ రేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ పేద ప్రజలపై ధరల భారం మోపుతుందని సీపీఎం జిల్లా కార్యద ర్శివర్గ సభ్యుడు లక్ష్మీ నారాయణ అన్నారు. గురు వారం మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాలులో త్రిపు రారం, నిడమనూరు మండలాల సీపీఎం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో త్రిపు రారం మండల కార్యదర్శి దైద శ్రీను, కందుకూరి కోటేష్, కోప్పు వెంకన్న, నల్లబోతు సోమయ్య, ఆకారపు నరేష్, వల్లపు వెంకన్న, చరణ్ రాజ్, దైద జానకమ్మ, మలికంటి చంద్ర శేఖర్, నర్సారెడ్డి, సుద ర్శన్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్య పరిష్కరించాలని వినతి

త్రిపురారం : గ్రామాల్లో వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు పడిశల సైదులు అన్నారు. గురువారం వీఓఎల సంఘం ఆధ్వర్యంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కోరుతూ ఎంపీడీఓ అలివేలు మంగమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు విడు దల చేసి నేరుగా వీఓఏల బ్యాంక్ ఖాతాలోనే వేయాలన్నారు. ప్రతి వీఓఏకు ఆరోగ్య బీమా సౌక ర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ధనల క్ష్మి, పుష్పలత, ఏడుకొండల్, స్వామి, అనిత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల ధర్నా

గుర్రంపోడు : తమ సమస్యల పరిష్కారానికి ఆం దోళనలో భాగంగా గురువారం మండలకేంద్రంలో ఐకేపీ వీఓఏలు ధర్నా చేపట్టారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఏఓల మండల అధ్యక్షురాలు సల్వాది సైదమ్మ, రుద్ర వెంకన్న, లక్ష్మీ, యాదయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న అలుగుబెల్లి శోభారాణి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తా నని జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్, పెద్ద అడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణిఏవి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కేశంనే నిపల్లి, భీమనపల్లి గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కిం ద మంజూరైన రూ.20 లక్షల వ్యయంతో మం జూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ,ఏవిరెడ్డి, కాంగ్రెస్ మం డల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య, సర్పంచ్ సునితరవినాయక్, నాగమణీవెంకట య్య, మధుసూధన్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకు లు బోద్యానాయక్, కాంగ్రెస్ నాయకులు పల్లె సత్యనారాయణ, జాన్‌రెడ్డి,శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

పెద్దవూర : అపరిచిత వ్యక్తుల పట్ల ప్రమత్తంగా ఉం డాలని నాగార్జునసాగర్ సీఐ. కె.నాగరాజు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని జయ రాంతండాలో నిర్వహించిన కళాజాతాలో పాల్గొని మాట్లాడారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌పై జాగ్రత్త వహించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యంమై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పచ్చిపాల పరమేష్, సర్పంచ్ రమావత్ దీపా దీనానాయక్, ఎంపీటీసీ శ్రీరాములు, పాల్గొన్నారు.